క్లుప్తంగా

వాల్వ్‌కు మరమ్మతు



చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి–హుస్నాబాద్ ఆర్అండ్‌బీ రహదారి పక్కన లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పథకం పైపు లైన ఎయిర్ వాల్వ్‌ను అధికారులు ఎట్టకేలకు సరిచేశారు. బుధవారం సాక్షిలో 'భగీరథ ఎయిర్‌వాల్వ్ లీకేజీ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. మిషన్ భగీరథ పథకం అధికారులు స్పందించి ఎయిర్ వాల్వ్‌ను సరిచేశారు. అధికారులు ఎప్పటికప్పుడు పైపులైన్‌లను సందర్శించాలని వారు కోరారు.

కార్యదర్శికి సన్మానం

చొప్పదండి: మండలంలోని కొలిమికుంట గ్రామ కార్యదర్శిగా ఎనిమిదేళ్ల పాటు విధులు నిర్వహించిన ప్రవళిక బదిలీపై వెళ్లడంతో బుధవారం గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు. కొత్తగా విధులు నిర్వహించేందుకు వచ్చిన లీలాదేవికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, చొక్కాళ్ల కనుకయ్య, సత్తు నర్సయ్య, మల్యాల మహేందర్, ఆకుల సురేశ్, పోగుల రమేశ్, సత్తు మోహన్, ఏగోళపు రాజు, చొక్కాళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

శంకరపట్నం: శంకరపట్నం ఎస్సైగా కొత్తపల్లి రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు.



ఎస్సై రవి

ఇసుక డంపు స్వాధీనం

మానకొండూర్: మండలంలో ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శ్రీనివాస్‌నగర్‌లో అక్రమంగా ఇసుక డంపు ఉందన్న స్థానికుల సమాచారం మేరకు సీఐ సదన్‌కుమార్ బుధవారం తనిఖీ చేపట్టారు. సుమారు 40 ట్రాక్టర్ల ఇసుక డంపును మైనింగ్, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రుణమాఫీ వివరాల పరిశీలన



వివరాలు పరిశీలిస్తున్న ఏఈవో

శంకరపట్నం: రైతుల రుణమాఫీ వివరాలను కేశవపట్నం రైతువేదికలో ఏర్పాటు చేసిన కంప్యూటర్‌లో ఏఈవోలు రాజుకుమార్, లక్ష్మీప్రసన్న బుధవారం పరిశీలించారు. మండలంలోని కన్నాపూర్, రాజాపూర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు తమకు జాబితాలో రుణమాఫీ కాలేదని విన్నవించారు. రుణమాఫీ కాని రైతులందరికీ మూడో విడతలో మాఫీ అవుతాయని అధికారులు తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు



రామడుగు: ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన కదిరి కృష్ణపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బుధవారం రామడుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, భాస్కరాచారి, శ్రీనివాసాచారి, సత్యనారాయణాచారి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జమ్మికుంట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని టౌన్ ఎస్సై వివేక్ అన్నారు. బుధవారం పట్టణంలోని చందన హోటల్ వద్ద సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచిత సెల్ ఫోన్ నుంచి వచ్చిన లింక్‌లను క్లిక్ చేయొద్దని, సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలను హ్యాక్ చేసి డబ్బులు దండుకుంటారన్నారు. యువత గంజాయి, మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు అమ్మకాలు సాగిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు మోక్షమెప్పుడో?

- నాలుగుసార్లు గండిపడ్డ గంగాధర–ఇస్తారిపల్లి రోడ్డ్యాం
- రెండేళ్ల క్రితం నిధులు మంజూరు
- పనులు ప్రారంభించకపోవడంతో వాహనదారుల ఇబ్బంది



గంగాధర: రెండు గ్రామాల మధ్య రోడ్డ్యాం

గంగాధర: మండలకేంద్రం నుంచి ఇస్తార్‌పల్లి మీదుగా నారాయణపూర్ గ్రామానికి వెళ్లే రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం నిధులు మంజూరాయ్యారు. ఏడాదికింద అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా ఇప్పటివరకు పనులు ప్రారంభానికి నోచుకోలేదు. గంగాధర–ఇస్తార్‌పల్లి మధ్య ఎల్లమ్మ చెరువు నుంచి వెళ్లే వాగుపై రోడ్డ్యాం రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలతో చెరువు కట్ట తెగి భారీగా వరద రావడంతో కొట్టుకుపోయింది. మరమ్మతులు చేసినా నిలవలేదు. రెండేళ్ల క్రితం రోడ్డుతో పాటు, రోడ్డ్యాం నిర్మాణానికి రూ.1.28 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మండలంలోని గంగాధర–నారాయణ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్తారిపల్లి గ్రామాల మధ్య వాగుపై ఉన్న రోడ్డ్యాం తరుచూ తెగిపోతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాలు, వరద ఉధృతికి తరుచూ రోడ్డ్యాంకు గండి పడటంతో పాటు, మరమ్మతులు చేపట్టినా రోడ్డు కొట్టుకుపోతుంది. దీంతో ఇరు గ్రామాల మధ్య ప్రజలతోపాటు రోడ్డ్యాంపైనుంచి వెళ్లే ప్రజలు, రైతులు ఇబ్బందిపడుతున్నారు.

రెండేళ్ల క్రితం గండి

రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలతో పాటు, ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు గంగాధర ఎల్లమ్మ చెరువులోకి చేరడంతో కట్టకు గండి పడింది. వాగులోని వరద ఉధృతి ఇస్తారుపల్లి గ్రామంలోని ఇళ్లను నీట ముంచడంతో పాటు, గ్రామ సమీపంలోని వాగుపై నిర్మించిన రోడ్డ్యాం కొట్టుకుపోయింది. అధికారులు బాధితులను పునరావాసానికి తరలించి, రెండ్రోజుల తర్వాత తిరిగి గ్రామానికి తీసుకొచ్చారు. రాకపోకలకు రోడ్డ్యాం మరమ్మతు చేయించారు. నాలుగు రోజులకే మళ్లీ వర్షం కురవడంతో మట్టి, పైపులు కొట్టుకుపోయాయి. ఇలా నాలుగుసార్లు కొట్టుకుపోవడంతో మరమ్మతు పనులు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత మట్టిపోసి మరమ్మతులు చేయడంతో రాకపోకలు సాగాయి. గతేడాది వర్షాకాలం సైతం రాకపోకలకు ఇబ్బందలు తప్పలేదు. ప్రస్తుతం రోడ్డ్యాం పరిస్థితి అధ్వానంగా మారింది. కొద్దిపాటి వరద వచ్చినా కొట్టుకుపోతోంది. పనులు ప్రారంభించే వరకైనా మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ఇస్తారుపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బంది



గంగాధర–ఇస్తారిపల్లి గ్రామాల మధ్య ఉన్న రొడ్యాంకు తరుచూ గండిపడి కొట్టుకుపోతుండటంతో గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బంది తప్పడంలేదు. రెండు ఫర్లాంగుల దూరంలోని గంగాధర గ్రామానికి వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం తిరిగిపోవాల్సి వస్తుంది. బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించేంత వరకు రొడ్యాం వద్ద పైపులు వేసి మరమ్మతు పనులు చేపట్టాలి.

– నజీర్ హుస్సేన్, మాజీసర్పంచ్, నారాయణపూర్

నిధులు మంజూరయ్యాయి



భారీ వరదలకు గంగాధర–ఇస్తారుపల్లి గ్రామాల మధ్య ఉన్న రొడ్యాం తరుచూ గండి పడుతుండటంతో సమస్యను అప్పటి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దృష్టికి తీసుకెళ్లాం. బ్రిడ్జి నిర్మాణానికి రూ.కోటి 28 లక్షలు మంజూరు చేయించారు. టెండర్లు సైతం ఖరారయ్యాయి. పనులకు శంకుస్థాపన చేసినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. వర్షాకాలంలో మళ్లీ సమస్యలు తప్పడం లేదు.

– మాజీసర్పంచ్, గంగాధర

సామాజిక చైతన్య దీక్షలు జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శంకర్, స్వామి, అంజయ్య, నాయకులు

హుజూరాబాద్: సామాజిక చైతన్య దీక్షలు ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తామని, జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామి కోరారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రాంతీయ భాషల్లో నాన్ డీటైల్డ్‌గా అందించాలని డిమాండ్ చేశారు. మాల మహానాడుగా గొంతెత్తి ఢిల్లీలో పోరుబాటకు సిద్ధమైందని, ఇందుకోసమే సామాజిక చైతన్య దీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో వెంటనే మహిళా బిల్లును అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకన్న, హుజూరాబాద్ మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, నాయకులు ముద్దమల్ల లక్ష్మి, పసుల స్వామి, వేముల పుష్పలత, సొల్లు సునీత, కొండ్ర మమత, జక్కుల బాబు, గూడ కిష్టయ్య, జూపాక శ్రీను, కోడెం నర్సింగ్, సందెల వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలి



మాట్లాడుతున్న సీఐ రమేశ్

హుజూరాబాద్ : విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు వెళ్తే అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని సీఐ రమేశ్ అన్నారు. పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో స్మైల్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కూలీలు



మొక్కలు నాటుతున్న కూలీలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న నిర్మాణ సంస్థకు చెందిన కాంట్రాక్టర్ మొక్కలను తొలగించిన విషయం తెలిసిందే. దీంతో రెండువైపులా చెట్లు లేకపోవడంతో అధికారులు ఓ వైపు విస్తరణ కోసం సేకరించిన భూమిలో కూలీలతో మొక్కలు నాటిస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు

కరీంనగర్ అర్బన్: వేతనాల పెంపును హర్షిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం తెలంగాణచౌక్‌లో 'ప్రజాపాలనకు పాలాభిషేకం' పోస్టర్‌తో ఆనందం వ్యక్తం చేయగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తమ బతుకుల్లో వెలుగులు నింపిన రేవంత్ సర్కారుకు జీవితాంతం రుణపడి ఉంటామని సారథి కళాకారులు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళీగౌడ్, కైరి తిరుపతిగౌడ్, పొద్దుపొడుపు శంకర్, గొల్లపల్లి శ్రీకాంత్‌చారి, పుల్ల శ్రవణ్, వొల్లాల వాణి, కంసాని ఉదయ, పంతంగి అర్చన, గసిగంటి సంధ్య, చిలుముల రాధ, మిట్ట సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్: జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో 'హలో మాల' పేరిట చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ తెలిపారు. బుధవారం నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద చలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరించారు. పలు సామాజిక సమస్యల పరిష్కారానికి ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. దీక్షల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి మాలలు, దళిత గిరిజన బహుజన సంఘాల మేధావులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

దూరవిద్యలో ప్రవేశాలకు ఆహ్వానం

జమ్మికుంట: డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీదూర విద్యలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్, కోఆర్డినేటర్ డాక్టర్ స్వరూపరాణి తెలిపారు. ఆగస్టు 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ద్వితీయ,తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. వివరాలకు 73829 29775 నంబరును సంప్రదించాలని సూచించారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధురాలు మృతి

వీణవంక: మండలంలోని బొంతుపల్లికి చెందిన పోలు సత్తమ్మ (84) వృద్ధురాలు బుధవారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తమ్మ బుధవారం బహిర్భూమికి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలించారు. ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలో శవమై కనిపించడంతో గ్రామస్తులు కుటుంబీలకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలికి కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుమారుడు మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

అక్రమంగా మట్టి తరలింపుపై కేసు నమోదు

మానకొండూర్: మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పరును మానకొండూరు చెరువు కట్ట వద్ద పట్టుకున్నట్లు సీఐ సదన్‌కుమార్ బుధవారం తెలిపారు. అలాగే మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అన్నారం శివారులో పట్టుకొని ఈ రెండు వాహనాల డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు

విద్యానగర్: శ్రావణమాసంలో వివాహాలు, విహారయాత్రలు, శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన పంపిస్తామని ఆర్ఎం సుచరిత తెలిపారు. అవసరమైనవారు తమ పరిధిలోని డిపో మేనేజర్లను సంప్రదించాలన్నారు.

ఏఈ గఫూర్ బదిలీ

కరీంనగర్‌కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఏఈ గఫూర్ గ్రేటర్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ కేటాయించలేదు.

'నేతన్నలపై కనికరం లేదు'

గంగాధర: చేనేత కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని, ఉపాధి కల్పించకుండా ఉపాసం ఉంచుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. తమ కు ఉపాధి కల్పించాలని వారం రోజులుగా గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం బీజేపీ నాయకులు సంఘీబావం తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పవర్‌లూమ్ కార్మికులకు పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో బతుకమ్మ చీరల తయారీతో కార్మికులకు ఉ పాధి లభించిందని, ప్రస్తుతం ఎలాంటి ఆర్డర్లు లేవన్నారు. చేనేత కార్మికుల సమస్యలు పరి ష్కారమయ్యే వరకు అండగా ఉంటామన్నారు. నాయకులు వాసాల రమేశ్, పెరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, వెంకటరమణారెడ్డి, శ్రీపతి చంద్రశేఖర్, కమటం రాజమల్లు, రాజేంద్రప్రసాద్, ఆకుల మనోహర్, వొడ్నాల రాజు పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గానికి సన్మానం



మార్కెట్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న మాజీ సర్పంచులు

చొప్పదండి: చొప్పదండి వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యులను బుధవారం మండలంలోని మాజీ సర్పంచులు ఘనంగా సన్మానించారు. మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్‌లను మాజీ సర్పంచులు సన్మానించారు. కార్యక్రమంలో పురం రాజేశం, మునిగాల సుధాకర్‌గౌడ్, నెరుమట్ల మల్లేశం, కొత్తూరి శంకరయ్య, యెన్నం మనోహర్, తొట్ల తిరుపతి, గజ్జెల మొగిలి, బత్తిని బుచ్చయ్య, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి, పక్కన లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, నాయకులు

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి కేటాయించిన లబ్ధిదారులకు అప్పగించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆర్నకొండలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులు, బీజేపీ నాయకులతో కలిసి బుధవారం సందర్శించారు. వర్షాలతో ఇళ్లు లేని వారు నరకయాతన పడుతుంటే, పూర్తయిన ఇళ్లపై జిల్లా మంత్రి సమీక్ష చేయడానికి కూడా సమయం దొరకడం లేదా? అని ప్రశ్నించారు. చొప్పదండిలో సగం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లు కొట్టాలుగా మారడం శోచనీయమన్నారు. ఆర్నకొండలో కరెంటు కనెక్షన్, నల్లా కనెక్షన్‌లు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, మొగిలి సారయ్య, బైరగోని కిట్టుగౌడ్, చిల్ల శ్రవణ్, పాకాల మహేశ్, మ్యాకల రాము, మహేశ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- ఎంపీడీవోకు మాజీ సర్పంచ్‌ల వినతి



ఎంపీడీవో మధుసూదన్‌కు వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్‌లు

చిగురుమామిడి: గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను ఇప్పటివరకు విడుదల కాలేదని మండలంలోని ఆయాగ్రామాల మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీడీవో మధుసూదన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్న సమయంలో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అప్పులు చేసి పనులు చేశామన్నారు. ఎస్ఎఫ్‌సీ, సీఎఫ్‌సీ, జెడ్పీగ్రాంటు, ఎన్ఆర్ఈజీ ఎస్, సీడీపీ గ్రాంట్ల కింద 17 గ్రామాలవారికి దాదా పుగా రూ.2.36 కోట్లు రావాల్సి ఉందన్నారు. ముది మాణిక్యం గ్రామానికి రూ.22.0 లక్షలు, గునుకులపల్లెకు రూ.22.0 లక్షలు, గాగిరెడ్డిపల్లికు రూ.33.0 లక్షలు, ఒగులాపూర్‌కు రూ.3.0 లక్షల బిల్లులు రావాల్సి ఉందని మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు జక్కుల రవి తెలిపారు. సీతారాంపూర్‌కు రూ.22.0 లక్షలు, చిన్నముల్కనూర్‌కు రూ.9.0 లక్షలతో పాటు మిగిలిన గ్రామాలతో కలిపి రూ.2కోట్ల 36 లక్షల బిల్లులు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తాజా మాజీ సర్పంచ్‌లు సన్నీళ్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్, గోలి బాపురెడ్డి, శ్రీమూర్తి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మానకొండూర్: మండలంలోని ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని అన్నారం గ్రామంలో బుధవారం జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. కూలీల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరంలో పనిచేసిన కూలీలకు ఆరు వారాల డబ్బులు ఇంతవరకూ రాలేదన్నారు. ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కూలీ డబ్బులు సకాలంలో అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

రహదారికి మరమ్మతులు



పనులు పరిశీలిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి వెళ్లే రహదారిలో వంతెన కుంగి ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు బుధవారం మరమ్మతు పనులు చేయించారు. గుంతలుపడడంతో వాటిని కంకర, సిమెంట్‌తో పూడ్చివేయించారు. దీనితో వాహనదారులు సింగిల్‌విండో చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్‌రావు, రైతు బంధు జిల్లా కమిటీ సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ ఉపసర్పంచ్ పూదరి వెంకటేశ్, పలువురు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లు తొలగించాలి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రధాన రహదారుల మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని కోరుతూ విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీకే రైతుమిత్ర సమన్వయ సమితి నాయకులు కమిషనర్ సమ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. సాగి వీరభద్రరావు, చందుపట్ల జనార్దన్, గూడూరి స్వామిరెడ్డి, బత్తుల మనోజ్, పసుల స్వామి, కోటోజు జ్యోతిరాణి, బండ సంపత్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.